సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
శనివారం, ఆగస్టు 31, 2024
డిజిటల్

WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342




# పర్యాటకానికి సొబగులు

- ఆధ్యాత్మిక, ప్రకృతి, హెల్త్ టూరిజంపై విడివిడిగా కార్యాచరణ
- తితిదే తరహాలో యాదగిరిగుట్టకు ఆలయ బోర్డు
- ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో హెల్త్ హబ్
- హైదరాబాద్ వెలుపల వెయ్యి ఎకరాల్లో మరో జూ పార్క్
- అనంతగిరిలో ప్రకృతి వైద్య కేంద్రం.. రామప్ప ఆకృతిలో కీసర ఆలయం
- 'స్పీడ్' ప్రాజెక్టుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ ప్రభ, హైదరాబాద్: రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మిక, ప్రకృతి, ఆరోగ్య విభాగాల్లో పర్యాటకం అభివృద్ధికి విడివిడిగా పాలసీలను తయారు చేయాలని స్పష్టం చేశారు. పర్యాటకంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకుని.. వాటిలో మెరుగైనవి అనుసరించాలని సూచించారు. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) సమీక్షలో భాగంగా పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డిలతో కలిసి శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.అటు ఉద్యోగాల కల్పనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

### పీపీపీ విధానంలో కొత్త ప్రాజెక్టులు

'కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే సరిపోదు. హోటళ్లు, అతిథిగృహాలు నిర్మించి వదిలేస్తే ఉపయోగం ఉండదు. నిరంతరం వీటి నిర్వహణ మెరుగ్గా ఉంటేనే పర్యాటకులు వస్తారు. అందుకే కొత్త ప్రాజెక్టులన్నీ ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలి. తెలంగాణలో ఉన్న ప్రాచీన ఆలయాలు, చారిత్రక స్థలాలతో పాటు అటవీ ప్రాంతాల్లో పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి. అవసరమైన చోట్ల రాత్రి విడిది ఉండేలా కాటేజీలను నిర్మించాలి.

### పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

హైదరాబాద్ బయట సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్‌ను ఏర్పాటు చేయాలి. వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకువచ్చి కొత్త జూ పార్క్‌లో ఉంచాలి. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అనంత్ అంబానీ మూడువేల ఎకరాల్లో వనతార పేరిట వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, సంస్థలను కూడా రాష్ట్రానికి ఆహ్వానించాలి.

### వికారాబాద్ జిల్లా అనంతగిరి ప్రాంతంలో

వికారాబాద్ జిల్లా అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉంది. అక్కడ ఉన్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలి. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్‌స్టిట్యూట్ తరహాలో ప్రకృతి చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను పిలవాలి.

### ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త పాలసీలు

హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలి. ఇందులో తమ సెంటర్లు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే సంస్థలకు తగిన ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త విధానం తయారు చేయాలి. వివిధ దేశాల నుంచి వచ్చేవారు నేరుగా ఎయిర్‌పోర్ట్ నుంచి ఆసుపత్రికి వెళ్లి వైద్యుల అపాయింట్‌మెంట్, చికిత్స తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### యాదాద్రి రాజగోపురానికి బంగారు తాపడం

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరి గుట్టకూ టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలి. తితిదే మాదిరే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధివిధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలి. యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలి. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు చాలావరకు సగంలో ఆగాయి. ఇంకా చేయాల్సిన పనుల వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలి. కీసరగుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా నిర్మించాలి.





# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి ఆర్థిక సాయం

**దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్**



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ వాసులు ధనుంజయ్ 6 సంవత్సరాల కుమారుడు గత కొన్నిరోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతు చికిత్స చేయించుకోడానికి ఆర్థిక స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే హన్మంతన్న స్పందించి తనవంతుగా ఆర్థిక సాయం అందించారు. అనంతరం తాను మాట్లాడతు కే.హెచ్.ఆర్ సేవాదళ్ సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తమవంతు సాయం ఈ (9666685869) ఫోనే పే నెంబర్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు.



# బదిలీపై వెళ్తున్న ఏఈఓకు సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామ రైతులు గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారి గౌస్ కు ప్రజా ప్రతినిధులు రైతులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఆయన ఉద్యోగం రీత్యా రైతులకు సకాలంలో సేవలు అందించటంతో పాటు వ్యవసాయపరంగా అభివృద్ధికి కృషి చేస్తూ పలు సూచనలు చేసేవారని కొనియాడారు. ఆయన బదిలీపై ఎటు వెళ్లిన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ రైతులకు సాయ సకరాలను, పలు సూచనలు ఇస్తూ రైతుల కష్టాలను తీర్చాలన్నారు. అనంతరం నూతన ఏఈఓ ప్రశాంతును స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఉపాధ్యక్షులు రామిరెడ్డి,గోపాల్ రెడ్డి, ఓలే లింగప్ప రైతులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం

- గెలుపోటములను సమానంగా తీసుకోవాలి
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** క్రీడల పోటీలో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెరుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. హత్నూర మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడా ఉత్సవాలను శుక్రవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు అంతేకాకుండా ప్రతి క్రీడాకారులకు క్రీడల స్ఫూర్తితో ఆడి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపు నాకు నాంది పలుకుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొద్దిసేపు క్రీడాకారులతో ఆడి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు. సీనియర్ నాయకులు. ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి. సత్యం గౌడ్. మాజీ సర్పంచ్ వెంకటేశం. బి వి శివ శంకర్ రావు. మాజీ ఎంపీటీసీ.ఇంద్ర సతీష్. మాయిని శ్రీకాంత్. మాయిని వీరేందర్. అజ్మత్ అలీ (అజ్జు) రఫీషా. ఇబ్రహీం. సురేష్ గౌడ్. నరసింహారెడ్డి. రామచంద్ర రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ నమోదుపై

# ఇంటింటా సర్వే..

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలంలోని పోతాంగల్ మండలంలోని పలు గ్రామాలలో ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతుందని పోతంగల్ తహసిల్దార్ మల్లయ్య తెలిపారు. ఓటర్ లిస్ట్ లోని చనిపోయిన వారి పేర్లను తొలగించి, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల పేర్లు నమోదు చేయాలని బిఎల్ఓలకు అంగన్వాడీ టీచర్లకు ఆదేశించారు. గ్రామం నుంచి వెళ్లిపోయిన వారి పేర్లు వివాహమైన వారి పేర్లు ఓటర్ జాబితా నుండి తొలగించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఓటర్ లిస్టులోని ఇంటిపేరు ఫోటో తప్పు ఉన్నచో సరిచేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పొతంగల్ ఆర్ఐ. సాయిలు, బిఎల్వోలు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభించిన

# కొలుకుల జైహింద్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పొలాల బస్తిలో ప్రభుత్వ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన హెల్త్ క్యాంపును యువజన నాయకుల కొలుకుల జైహింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు నిర్వహించిన పరీక్షల్లో ఓ వ్యక్తికి డెంగ్యూ వ్యాధి సోకినట్లు గుర్తించారు. అనంతరం జైహింద్ మాట్లాడుతూ వర్షాకాల సమయంలో పలు అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా దోమల నివారణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కతమ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ల కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్, సిస్టర్ లలిత, ఆశా వర్కర్లు కళ్యాణి, మౌనిక, శ్రీలత, గాయత్రి, రత్నమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# డింక్ కల్చర్ అంటే?

**భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న పాశ్చాత్య పోకడలలో కొత్తగా వచ్చి చేరిన మరో అనాగరిక సాంప్రదాయమే, డింక్ కల్చర్. డింక్ అంటే డ్యూయల్ ఇన్కమ్ బట్ నో కిడ్స్. అంటే భార్య భర్త ఇద్దరు సంపాదిస్తారు. కానీ పిల్లలు కనడానికి ఇష్టం ఉండదు. భారతజాతి మనగడకు ప్రతి బంధకంగా మారుతున్న కొత్త దురాచారం మరియు ప్రకృతి విరుద్ధమైన ప్రయత్నం ఇది.**

నాగరికత అభివృద్ధి చెందింది అని భావించే ప్రస్తుత తరుణంలో, శాస్త్ర సాంకేతిక ప్రగతి మానవ జీవన గమనాన్ని తిరోగమన లేదా ప్రకృతి నియమానికి విరుద్ధంగా తీసుకెళ్తుంది. పిల్లలు కలగకుండా కుటుంబ నియంత్రణ పాటించటం. ఒక్కరు ముద్దు, ఇద్దరు హద్దు,ఆపై అసలే వద్దు. అనే కుటుంభనియంత్రణ ప్రచారంతో ఎక్కువ ఆకర్షితులు మరియు ప్రభావితులు అయింది హిందువులు మాత్రమే. అందుకే స్వాతంత్రానంతరం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం హిందూ జనాభాను తగ్గించడానికి విసిరిన పాచికలో బలి అయింది హిందువులే. ఏ యుద్ధం,రక్తపాతం లేకుండానే పథకం ప్రకారం హిందూ జనాభాను తగ్గించగలిగారు.

### హిందువులపై కుట్ర..

గర్భధారణ జరగగానే ఆరోగ్యం శిశు క్షేమం కోసం ఎప్పటికప్పుడు వైద్యున్ని సంప్రదించటంలో తప్పులేదు. కాని అధికంగా మందులు వాడటం వలన పుట్టిన శిశువుల్లో క్షోభ్యత మందగించటం, తద్వారా హిందూ జనాభా క్రియా హీనంగా మారటం జరుగుతోంది. హిందూ జనాభాను తగ్గించాలనుకునే సెక్యులర్ ముసుగులో ఉన్న వైద్యులు హిందువులపై పన్నే కుట్రలో రెండు రకాలు ఉంటాయి 1. ప్రసవ సమయంలో చేసే పెద్ద ఆపరేషన్ లేదా సిజేరియన్. 2. వివిధ కారణాలతో గర్భసంచిని తొలగించటం. ఇలా ఎలాంటి అలజడి లేకుండానే హిందూ జనాభాను తగ్గించే ప్రయత్నం విజయవంతం అవుతూనే ఉంది.

### ఆడపిల్లలే కరువయ్యారు..

ధనార్జనే ధ్యేయంగా పనిచేసే కొందరు డాక్టర్లు మరియు డయాగ్నోస్ సెంటర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేసి తల్లి గర్భంలో కనుక ఆడపిల్ల ఉంటే వెంటనే భ్రూనహత్యలకు ఉసిగొల్పుతున్నారు. ఈ విధానం వలన హిందూ జనాభాలో లింగ అసమతౌల్యం ఏర్పడి ఆడ, మగ జనాభా నిష్పత్తిలో తీవ్ర తేడాలు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం PNDT ప్రీ నాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్ అనే చట్టం 1994 లో చేసింది. 2003లో ఈ చట్టానికి మరికొన్ని సవరణలు చేసి ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించడం జరిగింది కానీ డబ్బుకు కక్కుర్తి పడే కొందరు గర్భస్థ శిశువు ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు ఈ హత్యలకు శిశువు యొక్క తల్లి దండ్రులు కూడా కారణమే. ఈ అనాగరిక విధానాల వల్ల కొన్ని ఉన్నత వర్గాల లేదా అగ్రవర్ణాల కుటుంబాలలో ఆడపిల్లలే కరువయ్యారు. ఇప్పుడు ఆ కుటుంబాల పరిస్థితి అమ్మాయి దొరికితే చాలు అనే స్థాయికి చేరింది.

## హిందూ జాతి మనుగడ కష్టం...

హిందువుల మానసిక స్థితిలో మార్పు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. సంతానాన్ని ధనార్జనకు లేదా కెరియర్ కు అడ్డంకిగా భావించటం, ఆడపిల్లల్ని భారంగా భావించటం మానుకోవాలి. గర్భసంచి తొలగింపు, సరోగసి లేదా అద్దెగర్భం వంటి ప్రకృతి విరుద్ధమైన చర్యలకు దూరంగా ఉండాలి. అలాగే కొత్తగా వచ్చిన డింక్ కల్చర్ కి పూర్తి దూరంగా ఉండాలి. లేకపోతే హిందూ జనాభా పతనం తీవ్రం అవుతుంది. ఆకలి మనిషికి ఎంత అవసరమో, ప్రత్యుత్పత్తి అంతే అవసరమని హిందువులు గుర్తించాలి.లేదంటే హిందూ జాతి మనుగడ కష్టం అవుతుంది. సంతానం సమస్యలకు మూలం అనే సంకుచిత ధోరణి విడనాడాలి. కుటుంభ జీవనంలో ఉండే మాధుర్యం మరియు విలువ తెలుసుకోవాలి. వ్యక్తిగత ఇష్టాల కంటే సామాజిక కట్టుబాట్లు, సామాజిక జీవనం గొప్పదని తెలుసుకోవాలి. సంతానాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దటం. కుటుంబ బాంధవ్యాల అంతరార్థం, ప్రాధాన్యత తెలుసుకొని ఇల్లే ఇలలో స్వర్గసీమ అనే భావన, బాంధవ్యాలు, పిల్లలు గొప్ప అనే స్థితి ప్రతి హిందువులో ఏర్పడాలి. అని ఆశిస్తున్నా..



రుద్రోజు శ్రీనివాస్
సామాజిక కార్యకర్త
కరినగర్ 505001
సెల్ నం.9440763351

# ఇప్పటికీ ఆమే నాకు స్ఫూర్తి!

'క్రూ'తో ఇటీవలే ప్రేక్షకులను పలకరించిన అందాల తార కృతి సనన్.. త్వరలో 'దో పత్తీ'తో తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. మిస్టరీ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో సీనియర్ కథానాయిక కాజోల్‌తో కలిసి నటించనుంది కృతి. ఈ సినిమాతోనే ఆమె నిర్మాతగానూ మారడం మరో విశేషం. ఈ సందర్భంగా కాజోల్‌తో కలిసి నటించిన 'దిల్‌వాలే' సినిమా రోజుల్ని గుర్తు చేసుకుంటూ కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది కృతి. "'దిల్‌వాలే' షూటింగ్ రోజులు నాకింకా గుర్తున్నాయి. ఇది నా రెండో చిత్రం. అప్పుడు నాకు సినిమాలపై అంతగా అవగాహన లేదు. సెట్‌లో ఎలా మాట్లాడాలో కూడా తెలియదు. ఈ చిత్రంలో మేమిద్దరం అక్కాచెల్లెళ్లుగా  కనిపించాము. అప్పటికే కాజోల్ అగ్రకథానాయికగా చిత్రపరిశ్రమలో రాణీస్తోంది. ఆ సమయంలో నేను ఆమెతో కలిసి పనిచేయడం గర్వంగా భావించాను. తన నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మళ్లీ తొమ్మిదేళ్ల తరవాత ఆమెతో నటించడం చాలా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికీ కాజోల్ సినీప్రయాణాన్ని, నటననీ స్ఫూర్తిగానే తీసుకుంటాను. గడిచే ప్రతి సంవత్సరానికి మరింత మెరుగ్గా ఉత్సాహంగా కనిపిస్తుందామె" అని చెప్పుకొచ్చింది కృతి.



